# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02   సంచిక : 143   ప్రకాశం, ఆదివారం 22- 02 - 2026   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## అక్రమ కేసులతో ప్రజా గొంతుకలను అడ్డుకోలేరు

### వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** రాష్ట్రం లో వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించి ప్రజల గొంతుకగా ఉన్న వారిని అడ్డుకోలేరని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. అంబటి రాంబాబు పై అక్రమ కేసులు బనాయించి ప్రజల గొంతుకగా మారుతున్న ఆయనను అడ్డుకోవాలని కూటమి సర్కార్ ప్రయత్నించిందని ఆయన విమర్శించారు. కానీ అక్రమ కేసులు ఆయనను ఏమి చేయలేకపోయాయని మరింత రచించిన ఉత్సాహంతో ఆయన ప్రజల గొంతుకుగా ముందుకొస్తున్నారని వెల్లడించారు. ఇకనైనా కూటమి సర్కార్ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధను అభివృద్ధి వైపు పేడితే రాష్ట్రం బాగుపడుతుందని ఆయన హితువు పలికారు. కూటమి సర్కా తన తీరు మార్చుకోకపోతే ప్రజలే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రం లో కూటమిపాలన కనిపించడం లేదని విమర్శించారు. అభివృద్ధి చేయాల్సిన కూటమినేతలు కేవలం శంకుస్థాపనలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఆశిస్తున్నది శంకుస్థాపనలు కాదని ఆచరణలో అభివృద్ధి అని ఆయన పేర్కొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో... ఆకుపాటి




**పామూరు, ఫిబ్రవరి 21, క్రైం కౌంటర్** తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు పందిటి హరీష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని హరీష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన రాయుడు , గుత్తి అనిల్ , గద్దె సుధాకర్ , జైపాల్ రెడ్డి ,కంట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలలో... షేక్ హాజీగౌస్



**పామూరు, ఫిబ్రవరి 21, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షులు పందిటి హరీష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీగౌస్ పాల్గొని హరీష్ దంపతులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి షేక్ గౌస్ బాషా. హాజీమస్తాన్, సోమిశెట్టి శ్రీనివాసులు, బాదుల్ల,చలపతి పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న.. ఆకుపాటి వెంకటేష్



**పామూరు, ఫిబ్రవరి 21, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని అనిల్ గార్డెన్స్ నందు పత్తి మహంత్ పృధ్వీ – పులి శిరీషా గనిశ్చితార్థ వేడుకలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గద్దె సుధాకర్ , రేనాటి వెంకటేశ్వర్లు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె..



**క్రైమ్ కౌంటర్ న్యూస్..మార్కాపురం జిల్లా...**మార్కాపురం జిల్లా కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగులు రెండవ రోజు తమ నిరవధిక సమ్మెను కొనసాగించారు. సందర్భంగా వారికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె కాసిం వారికి మద్దతు ప్రకటించారు.

## ఇంటర్మీడియేట్ పరీక్షలకు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.

### పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... జిరాక్స్ సెంటర్లు మూసివేత

### పరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

### మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ వంటి చర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

**క్రైమ్ కౌంటర్ న్యూస్...ఉమ్మడి ప్రకాశం జిల్లా...** ఈ నెల 23 నుంచి మార్చి 24 వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం12 గంటల వరకు నిర్వహించు ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ , తెలియచేసారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఆర్మ్ గార్డులను పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, పరీక్ష పేపర్లు కేంద్రాలకు తీసుకొచ్చేటప్పుడు, సమాధాన పత్రాలు తీసుకెళ్లేటప్పుడు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాలు ఆవరణలో బయట వ్యక్తులు లేకుండా చర్యలు తీసుకున్నామని, పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలు నిఘా ఉంటుంది.ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా 79 కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరుగుతాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేంద్రాలలో అవసరమైన వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, ఎలాంటి అవకతవకలు, మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు ఎస్పీ , ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు ఇతర శాఖల సమయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేసామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసామని, పరీక్షలు జరుగు సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం తిరుగుతూ ఉంటాయని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలు దాటితే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబోరని, కావున దయచేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా చూడాలని సూచించారు.పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహించే అన్ని



శాఖల సిబ్బంది కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతి లేదన్నారు. చిట్టీలు, పుస్తకాలు పెట్టి మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ కు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లావ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 100/112 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ , తెలియచేసారు......

## మంచినీటిని సరఫరా చేయరా సార్!



**వలేటివారి పాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని బొంతవారిపాలెంలో చుశీడి చెర్లోపల్లె రక్షిత మంచినీటి పథకం పనిచేయనందున మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇక్కట్లుకు గురి వుతున్నారు. పోలేరమ్మ ఆలయం వద్ద ఉన్న బోరింగు నుంచి నీటిని తెచ్చుకోవాలంటే మహిళలు నానాఅగచాట్లుపడుతున్నారు. నేటికీ పది రోజులుఅవుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువు అయ్యారని పలువురు నుంచి సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.సమస్యను పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు సంబంధించి మంచినీటిని సరఫరా చేయాలని గ్రామ మహిళలు కోరుతున్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛ్ ఆంధ్ర, మన బాధ్యత... ఎమ్మెల్యే కందుల...



**క్రైమ్ కౌంటర్ న్యూస్.. మార్కాపురం జిల్లా....** మార్కాపురం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు,సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి,పాల్గొని ర్యాలీని ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది పతన ప్రజలు పాల్గొన్నారు.

## త్రాగునీటి పైపులైను వెంటనేపునరుద్దరించాలి



**ఉలవపాడు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** మండలంలోని ,రామకృష్ణాపురం గ్రామ ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధు సూధన్ యాదవ్ ప్రకటనలో తెలిపారు. బిపిసిల్ సిబ్బంది తమ పనుల కోసం కరేడు నుండి రామకృష్ణాపురం కు వెళ్ళే త్రాగునీటి పైపులైను ద్వసం చేశారు. దీనివలన రామకృష్ణాపురం ప్రజలు గత పది రోజుల నుండి త్రాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై పంచాయితీలో ఫిర్యాదు చేసినా వారు ఇంతవరకు బిపిసియల్ సిబ్బందిపై చర్యలను తీసుకోలేదు. వారిపై వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకొని పైపులైను వెంటనె పునరుద్దరించాలని ఆయన తెలియజేశారు.

# వైసిపి హయాంలో 300 పైగా ఆలయాలపై దాడులు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి, భయం లేవు.**
**గడిచిన 5 ఏళ్లలో జగన్ రెడ్డి.. హిందూ మతం, సంస్కృతి పై విషం**

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** గత ఐదు సంవత్సరాలలో 300కు పైగా ఆలయాల పై దాడులు జరిగాయి. రామతీర్థంలో శ్రీరాముల వారి విగ్రహం తల వేరుచేశారనీ ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు అన్నారు. పట్టణం లోని పామూరు రోడ్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో లేఖర్ల సమావేశము శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూఅంతర్వేదిలో స్వామివారి రథాన్ని తగలబెట్టారనీ పేర్కొన్నా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దజగన్మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని, తిరుమల వెళ్లి లెంపలేసుకుని క్షమాపణ కోరాలినీచెప్పారు.లేకపోతే ఈసారి ఆ 11 సీట్లు మిగలవని గుర్తుంచుకోండి అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం. గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులకు జగన్మోహన్ రెడ్డి కనీసం అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చూశాం అని తెలియజేశారు.. దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికి వస్తున్నాయనీ చెప్పారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షుడు బస్సారెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ నిర్వాసితులను ఆదుకోవాలంటూ సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి...



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా...** శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు కు సర్వం కోల్పోయి, గత 20 సంవత్సరాలుగా దుర్భర పరిస్థితిలను అనుభవిస్తున్నామని, వెంటనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఆరండార్ ప్యాకేజ్ వర్తింపచేయాలని, వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి నీరు అందించాలని, కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ముంపు గ్రామాల నిర్వాసితులు సిపిఎం, నాయకులు, రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో, సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడించి వినతి పత్రాలు అందజేశారు.

# రోడ్డు ప్రమాదం బాధితులకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ




**వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని చెర్లోపాలెం వద్ద మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది. కారు అదుపుతప్పి, రోడ్డు మార్జిన్ లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలయ్యాయి. నెల్లూరుకు చెందిన దంపతులు, పిసిపల్లి మండలంలోని పెదఇర్లపాడు గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి నెల్లూరు వెళుతున్నారు. చెర్లోపాలెం సమీపంలో కారు అదుపుతప్పి, రోడ్డు పక్కనున్న వెంకట్ ఫుడ్ కోర్ట్ సమీపంలోకి దూసుకెళ్లింది. దంపతులిద్దరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఇదే సమయంలో అటుగా వెళుతున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు , ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దంపతులను పరామర్శించి యోగక్షేమాలునుకనుక్కున్నారు. అనంతరం వారిని అంబులెన్స్ లో ఆసుపత్రికి పంపించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి**, మండలంలోని మాలకొండపై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈరోజు దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు పండితులు, అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను ఆయనపరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు చక్కగా ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ప్రసాద్ కు సూచించారు. పలువురు భక్తులతో మాట్లాడి వసతుల గురించి వాకబు చేశారు. అన్న ప్రసాదం స్వీకరించడంతో పాటు భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, శనివారపు మాల్యాద్రి, కామినేని అశోక్, గొర్రెపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

# పట్టు వస్త్రాల కార్యక్రమం



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**కలిగిరికొండ శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి పట్టు వస్త్రాల బహుకరణ కార్యక్రమం శనివారం జరిగింది. కుటుంబ సమేతంగా పాల్గొని చిరంజీవి రతన్ దేవరాయలనున ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆశీర్వదించారు

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న..

### ఏఎంసీ యారవ రమా శ్రీనివాస్, బొల్లా నరసింహ రావు




**పామూరు, ఫిబ్రవరి 21, క్రైం కౌంటర్** కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ నూతన గృహ మహోత్సవ వేడుకల్లో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు , మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు లు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిశెట్టి నారాయణ , వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు , తిరివీధి జనార్ధన్ , ముస్లిం మైనార్టీ నాయకులు కావేరీ రసూల్, ,పులి నాయబ్ రసూల్ , వాయినేని రాఘవ, షేక్ చిన హజరత్ గారు, మాజీ పట్టణ అధ్యక్షులు కాజా రంతుల్లా , ఫత్తు మస్తాన్ , మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుస్తక ఆవిష్కరణ



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి** మహాత్మా గాంధీ రోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయం లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పుస్తకావిష్కరణ శనివారం జరిగిశీది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినఎం. ఎస్. బేగ్ చైర్మన్ కృష్ణాజిల్లా గ్రంథాలయసంస్థ చేతుల మీదుగా "జర్నలిస్ట్ కథలు " పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బేగ్ మాట్లాడుతూ ముందుగా అందరికీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలను తెలియ జేశారు .అనంతరం వారు మాట్లాడుతూమాతృభాష మన ఆలోచనలకు మూలం మన సంస్కృతికి ఆధారం, మాతృభాషను ప్రేమించటం అంటే మనను మనమే గౌరవించుకోవడం అని తెలియజేశారు. జిల్లాలోని రచయితలు, కవులు, సాహితీవేత్తలు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు సూచనలను సలహాలను స్వీకరించి పరిశీలించిన మీదట గ్రంథాలయాలను అభివృద్ధి పథంలో తీసుకువస్తామని తెలియ జేశారు.చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా ఠాగూర్ గ్రంథాలయమునకు విచ్చేసి నందున గ్రంథాలయం నందలి ప్రతివిభాగాన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. జర్నలిస్టు కథలు పుస్తక సమీక్షకులు శ్రీ ఎం తిలక్ విశ్రాంత కార్యదర్శి ప్రెస్ అకాడమీ మాట్లాడుతూ రచయిత దాసరి ఆల్వార్ ఇప్పటికీ 54 పుస్తకాలు రాశారని ఆయన ఎన్నో అవార్డులు తీసుకున్నారని అందులో 1994లో కృష్ణాజిల్లా సీనియర్ జర్నలిస్ట్ అవార్డు 2007లో రైతు నేస్తం అవార్డు తీసుకున్నారని 2016లో ఉగాది పురస్కారం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అందుకున్నారని 84 సంవత్సరాల వయసులో ఈరోజుకి ఇంకా పుస్తకాలు రాస్తానే ఉండటం ఎంతో ఆనందదాయకమన్నారు . రచయిత దాసరి ఆళ్ళ నీ చైర్మన్ దుస్సాలువాతో సత్కరించారు. తదుపరి విచ్చేసిన అతిధులుచైర్మన్ నుదుస్సాలువాతో సత్కరించబడెను. ఈ కార్యక్రమానికి గ్రంథాలయాధికారి కే రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కలిమిశ్రీ , చలపాక ప్రకాష్ , నానగ, ఎస్ ఎం. సుభాని , వశిష్ట సోమేపల్లి,స్నిగ్ధమాధురి, ఆజామ్ , అజీజ్ రాధాకృష్ణ , జగదీష్ గ్రంథాలయ సిబ్బంది ఉమారాణి, ధనలక్ష్మి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న.. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి





**పామూరు, ఫిబ్రవరి 21, క్రైం కౌంటర్** పామూరులో టిడిపి వాణిజ్య విభాగం నాయకులు పందిటి హరీష్ నూతన గృహప్రవేశ సందర్భంగా ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు అమీర్ బాబు, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, ఫత్తు మస్తాన్, శేషం మోషే, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేయండి !

### చుండి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్




**కందుకూరు రూరల్ టి:నాగ బ్రహ్మం,** కందుకూరు నియోజకవర్గం లోని చుండి మోడల్ స్కూల్లో 2026- 27 సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశించేందుకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి వెంకటేశ్వరన్ తెలిపారు. ఈనెల 24 నుంచి మార్చి 31 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. బీసీ మరియు ఓసీ విద్యార్థులకు రూ. 200లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ 125 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉందని వెంకటేశ్వరన్ వివరించారు. ఆసక్తి అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# స్తంభించిన 'సహకారం'

**పీఏసీఎస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె**

**నిలిచిపోయిన రుణాల రికవరీ**

**సొసైటీల్లో లావాదేవీలు, రైతు సేవలకు ఆటంకం**



**క్రైం కౌంటర్ న్యూస్ :** అమరావతి, ఫిబ్రవరి 21 రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు నిరవధిక సమ్మె కారణంగా పీఏసీఎస్ల్లో ఆర్థిక లావాదేవీలకు అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా వ్యవసాయ రుణాల రికవరీ ప్రక్రియ నిలిచిపోయింది. పీఏసీఎస్ ఉద్యోగుల హెచ్ఆర్ పాలసీకి సంబంధించి 2019 మార్చి 1న అప్పటి టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో 36ను అమలు చేయకపోవడం, దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించకపోవడం వల్ల పీఏసీఎస్ ఉద్యోగులు ఉద్యమ బాట పట్టారు. వాస్తవంగా 2019 మార్చిలో జీవో వచ్చినా.. సార్వత్రిక ఎన్నికల కారణంగా అమలు కాలేదు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం హెచ్ఆర్ పాలసీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా... మరో జీవో జారీచేసి, ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లు తయారు చేసి, బదిలీలు చేయాలని భావించింది. దీనిపై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత రావడంతో ఏదీ ముందుకు తీసుకెళ్లకుండా, ఐదేళ్లు కాలక్షేపం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పీఏసీఎస్ ఉద్యోగులు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. ఇప్పుడు నిరవధిక సమ్మె ప్రారంభించారు. అత్యధిక శాతం సీఈవోలు, అసిస్టెం ట్ ఎగ్జిక్యూటీవ్లు, ఇతర సిబ్బంది సమ్మెలోకి వెళ్లారు. పంట రుణాలు, దీర్ఘకాల వ్యవసాయ రుణాలను రికవరీ సమయంలో ఉద్యోగులు సమ్మె బాట పట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా 2వేలపైగా పీఏసీఎ?సల్లో లావాదేవీలు స్తంభించాయి. వేల కోట్ల రుణాల రికవరీ నిలిచిపోయింది. గతేడాదిగా పీఏసీఎ?సలు కం ప్యూటరీకరణ జరగడంతో రుణాల రీషెడ్యూల్, పుస్తకాల్లో సర్దుబాటు వంటివి సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. ప్రతి రైతు నుంచి రుణాల అసలు, వడ్డీ వసూ లు చేసి, డీసీసీబీలకు జమ చేయాల్సి ఉంది. ఉద్యోగులు సమ్మెలో ఉండటంతో.. ఆర్థిక లావాదేవీలు స్తంభించాయి. సమ్మె నేపథ్యంలో హెచ్ఆర్ పాలసీ అమలుకు నిర్దిష్ట కాలపరిమితితో ప్రభుత్వం రూట్ మ్యాప్ ప్రకటించింది. కంప్యూటరీకరణ తర్వాత పీఏసీఎ?సల్లో ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు సిఫారసులు చేయడానికి, హెచ్ఆర్ పాలసీ సమస్యను పరిశీలించడానికి ఉన్నత స్థాయి కమిటీని నియమించింది.

ఫలితమివ్వని ప్రత్యామ్నాయ చర్యలుసమ్మె కాలంలో పీఏసీఎస్ల్లో రైతుసేవలకు అసౌకర్యం కలగకుండా సహకార శాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. డీసీసీబీల్లోని సూపర్వైజర్లు, స్టాఫ్ అసిసెంట్లను పీఏసీఎ?సల్లో తాత్కాలికంగా ఇన్చార్జిలుగా నియమించాలని సహకార శాఖ కమిషనర్ ఆప్కాబ్ ఎండీకి లేఖ రాశారు. దీనిపై ఏపీ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పీఏసీఎస్ ఉద్యోగుల సహకారం లేకుండా డీసీసీబీ అధికారులు రైతులతో లావాదేవీలు, రోజువారీ కార్యకలాపాలు, రికా ర్డుల నిర్వహణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. డీసీసీబీ సూపర్వైజర్లు, స్టాఫ్ అసిస్టెంట్లను పీఏసీఎస్లకు ఇన్చార్జీలుగా నియమిస్తే, డీసీసీబీల్లో బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలుగుతుందని స్పష్టం చేసింది. అలాగే పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళనను పరోక్షంగా పలుచన చేయడం తమకిష్టం లేదని అసోసియేషన్ స్పష్టం చేసింది. దీంతో ఓవైపు పీఏసీఎస్ ఉద్యోగుల సమ్మె, మరోవైపు డీసీసీబీ ఉద్యోగుల సంఘం అభ్యంతరాలతో సమస్య జఠిలమౌతోంది. ఈ పరిస్థితుల్లో పీఏసీఎ?సల్లో సేవలకు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న సహకార శాఖ ఉద్యోగులను వినియోగించవచ్చని అనుకుంటున్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** శ్రీ గాయిత్రి విద్యాసంస్థల ఆధ్వర్యంలోప్రధానోపాధ్యాయిని ఆర్. నీలుకుమారి అధ్యక్షతన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా శనివారం జరిగింది. ప్రధాన వక్తగా తెలుగు ఉపాధ్యాయులు ఇనకొల్లు మస్తానయ్య ఫిబ్రవరి 21న మాతృ భాషా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాల్సివచ్చినది, మాతృభాష యొక్క ప్రాధాన్యతను వివరించినారు. జి5 ప్రధానోపాధ్యా యిని ముప్పవరపు అనుపమ , తెలుగు ఉపాధ్యాయిని యు. నవకుమారి , విశ్రాంత ఉపాధ్యాయులు యలమందారావుఅమ్మ భాష ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఈ సందర్బంగా శ్రీ గాయిత్రి విద్యాసంస్థల యాజమాన్యం కరస్పాండెంట్ ఉఛైర్మెన్ సి. హెచ్. రామకృష్ణా రావు , మేనేజింగ్ డైరెక్టర్ సి. హెచ్. భరద్వాజ్ తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. తెలుగు తల్లి వేష ధారణలో విద్యార్థులు తెలుగుజాతి గొప్పతనాన్ని తెలిపే గానానికి నృత్యం మరియు శతక పద్యాలు రాగయుక్తంగా పాడి సభను అలరించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు సభా పరిచయం, వందన సమర్పణ చేసినారు. శ్రీ గాయిత్రి విద్యాసంస్థల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## మ్యూల్..గోల్మాల్ కమీషన్ లేదా అద్దెకు బ్యాంకు ఖాతాలు


**ఏజెంట్ల ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి, అమాయకులకు వల**

**వాటి ద్వారానే సొమ్ము కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు**

**షెల్ కంపెనీలకు మళ్లించుకుని విత్డ్రా**

**గత ఏడాదికాలంలో 400 మంది మ్యూల్ అకౌంట్దారులు అరెస్టు**

**కమీషన్కు కక్కుర్తిపడితే కటకటాలపాలు కావలసి ఉంటుందని పోలీసుల హెచ్చరిక**




**క్రైం కౌంటర్ న్యూస్ :** సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు (అక్రమంగా సంపాదించిన సొమ్మును దాయడానికి, తరలించడానికి ఉపయోగించే బ్యాంకు ఖాతా. ఈ ఖాతా ఒకరి పేరుపై ఉంటుంది. వేరొకరు వినియోగిస్తుంటారు) వరంగా మారుతున్నాయి. ఆ అకౌంట్ల ద్వారానే తాము కొల్లగొట్టిన డబ్బును దేశం దాటించి తమ జేబులో వేసుకుంటున్నారు. దీనివల్ల నిందితులను పట్టుకోవడం పోలీస్లకు సవాల్గా మారుతోంది. ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లను ఇస్తున్న వారిపై పోలీసులు దృష్టిపెట్టారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతుండడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. నేరాల నియంత్రణకు పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితాలను సాధించలేకపోతున్నారు. ఎందుకంటే మోసం ఇక్కడ జరిగితే నేరగాళ్లు నైజీరియా, కాంబోడియా, చైనా వంటి దేశాల్లో ఉంటున్నారు. బాధితుడి నుంచి కొల్లగొట్టిన డబ్బు కనీసం పది నుంచి 20 మ్యూల్ అకౌంట్ల ద్వారా మారుతూ చివరకు విదేశాల్లో ఉంటున్న నిందితుల ఖాతాలు, షెల్ కంపెనీల ఖాతాలకు చేరుతోంది. ఈ నేపథ్యంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని నేరగాళ్లకు ముకుతాడు వేసేందుకు పోలీసులు తమ వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. నేరం జరిగిన వెంటనే గనుక బాధితుడు సమాచారం ఇస్తే పోలీసులు స్పందించి డబ్బు ఏ ఖాతాలోకి వెళ్లిందో చూసి ఆ నిధులను ఫ్రీజ్ చేయాల్సిందిగా బ్యాంకు అధికారులను కోరుతున్నారు. బాధితులు ఆలస్యం చేస్తే మాత్రం ఆ నిధులు కొన్ని మ్యూల్ అకౌంట్లు మారి విదేశాలకు చేరిపోతాయి. కాబట్టి డబ్బు రికవరీ సాధ్యపడదు. పోలీసులు సైబర్ నేరాల్లో బాధితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా బ్యాంకు ఖాతాలను విశ్లేషిస్తే డబ్బు బదిలీ అయిన అకౌంట్లన్నీ మ్యూల్ అకౌంట్లేనని తేలుతోంది. బాధితుడి ఖాతా నుంచి డబ్బు డిపాజిట్ అయిన ఖాతాకు సంబంధించిన వ్యక్తికి ఆ నేరంతో ఎలాంటి సంబంధం ఉండడం లేదు. కేవలం కమీషన్ కోసం కక్కుర్తిపడి తమ ఖాతాలను ఇతరులకు విక్రయిస్తున్నట్టు దర్యాప్తులో వెల్లడవుతోంది. మ్యూల్ఖాతాలు సరఫరా చేసిన వారిపై కేసులు నమోదుఇటీవల కాలంలో మ్యూల్ ఖాతాల ద్వారా మోసాలు పెరుగుతుండడంతో పోలీసులు వాటిని సరఫరా చేసిన వారితోపాటు అకౌంట్దారులపై కూడా కేసులు నమోదుచేసి జైలుకు పంపిస్తున్నారు. గత ఏడాది కాలంలో మ్యూల్ అకౌంట్లను సైబర్ నేరగాళ్లకు సరఫరా చేసిన ఏజెంట్లతోపాటు ఖాతాదారులు దాదాపు 400 మందిని సైబర్క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు

కమీషన్కు ఆశపడి ఖాతాలు ఇస్తే కటకటాలే

కె.భవానీప్రసాద్, సైబర్క్రైమ్ సీఐకొంతమంది కమీషన్లకు కక్కుర్తిపడి తమ బ్యాంకు ఖాతాలను ఇతరులకు ఇస్తున్నారు. సైబర్ నేరగాళ్లు వాటిని ఉపయోగించుకుని ప్రజల డబ్బును కొల్లగొడుతున్నారు. సైబర్ నేరగాళ్లకు మ్యూల్ అకౌంట్లు ఇచ్చినట్టయితే వారిపై కేసులు నమోదుచేసి జైలుకు పంపిస్తున్నాం. ఎవరైనా రూ.పది వేలు ఇస్తామని ఆశచూపితే బ్యాంకు ఖాతాలు ఇవ్వకండి. బ్యాంకు ఖాతాలు ఇస్తే డబ్బులు, ఇతర బహుమతులు ఇస్తామని చెబితే అలాంటి వారి గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. డబ్బుకోసం కక్కుర్తిపడి ఖాతాలు ఇస్తే ఇబ్బందులు కొనితెచ్చుకున్నట్టేనని అందరూ తెలుసుకోవాలి.

ఏమిటీ మ్యూల్ ఖాతా...ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని, అమాయకులను, పేదలను కొందరు ఏజెంట్లు గుర్తించి కమీషన్ ఆశ చూపించి బ్యాంకు ఖాతా తెరవడం, అప్పటికే వారి పేరిట ఉన్న బ్యాంకు ఖాతా వివరాలు, పాస్బుక్, డెబిట్ కార్డులను తీసుకుంటారు. వాటిని సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. మ్యూల్ అకౌంట్లను సరఫరా చేయకుండా అడ్డుకోగలిగితే సైబర్ నేరాలకు పాల్పడే వారిని సులభంగా గుర్తించవచ్చుననేది పోలీసుల భావన.

## ఐఎన్ఎస్ అరిధమన్' సిద్ధం




**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 21** స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మూడో అణు జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అరిధమన్' త్వరలోనే నౌకాదళం అమ్ములపొదిలో చేరనుంది. మరో రెండు నెలల్లో దీనిని ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని విశ్వసనీయంగా తెలిసింది. విశాఖపట్నంలోని నేవీ షిప్ బిల్డింగ్ సెంటర్లో అణు జలాంతర్గాముల నిర్మాణం కొనసాగుతోంది. ఏటీవీ(అడ్వాన్స్డ్ టెక్నాలజీ వెజల్) ప్రాజెక్టు కింద వీటిని నిర్మిస్తున్నారు. మొదట రష్యా సహకారంతో ఐఎన్ఎస్ అరిహంత్ను నిర్మించి నేవీకి అందించారు. ఇది దశాబ్ద కాలం నుంచి సేవలందిస్తోంది. రెండోదైన ఐఎన్ఎస్ అరిఘాత్ను 2024 ఆగస్టులో ప్రారంభించారు. అదే సిర?సలో మూడోదైన ఐఎన్ఎస్ అరిధమన్ సముద్ర పరీక్షలన్నీ పూర్తి చేసుకొని సేవలకు సిద్ధమైంది. దీనిని ఇంకో రెండు నెలల్లో ప్రారంభించనున్నట్టు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. వీటిని స్ట్రాటజిక్ స్ట్రయిక్ న్యూక్లియర్ సబ్మెరైన్లు (ఎస్ఎస్బీఎన్)గా వ్యవహరిస్తున్నారు.

ఇవీ ప్రత్యేకతలు..

ఐఎన్ఎస్ అరిధిమన్ పొడవు 130 మీటర్లు. బీమ్ వెడల్పు 11 మీటర్లు. డ్రాఫ్ట్ సుమారు 10 మీటర్లు. ఇది సముద్ర ఉపరితలంపై ఉన్నప్పుడు ఆరు వేల టన్నులు, లోపల ఉన్నప్పుడు ఏడు వేల టన్నుల బరువును తరలించగలుగుతుంది. అధికారులు, నావికులు కలిపి 95 నుంచి 100 మంది వరకు ఉంటారు. ఉపరితలంలో గంటకు 12 నుంచి 15 నాటికల్ మైళ్ల వేగంతోను, సముద్రం లోపల గంటకు 24 నాటికల్ మైళ్ల వేగంతో ప్రయాణిస్తుంది. అవసరమైనంత ఇంధనం, సిబ్బందికి అవసరమైన ఆహారం సమకూరిస్తే ఎంత దూరమైనా ప్రయాణించే సామర్థ్యం దీనికి ఉంది. దీనికి 83 మెగావాట్ సామర్థ్యం కలిగి నీటి ఒత్తిడితో పనిచేసే సీఎల్డబ్ల్యూఆర్-బి1 రియాక్టర్ను అమర్చారు. ఇందులో బాలిస్టిక్ మిస్సైళ్లను నిట్టనిలువుగా ప్రయోగించే ఏర్పాట్లు ఉన్నాయి.

# సినిమా



## ఆమె కూడా హీరోయిన్ గా చేసింది

డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో వచ్చిన సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆయన డైరెక్షన్ లో వచ్చిన సినిమాలు దాదాపు హిట్ గా నిలిచాయి. ఇటీవలే ఆయనప్రభాస్ హీరోగా పెట్టి రాజా సాబ్ అనే సినిమా చేశాడు. ఈ సినిమా మిక్స్ టాక్ సొంతం చేసుకుంది. ఇక మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రోజుల్లో, బస్ స్టాప్, ప్రేమ కథ చిత్రం, భలేభలే మగాడివోయ్, మహానుభావుడు ఇలా చాలా సినిమాలు మంచి విజయాలను అందుకున్నాయి. ఇక ఇప్పుడు ప్రభాస్ తో సినిమా చేస్తున్నాడు మారుతి. ఇదిలా ఉంటే మారుతి సినిమాల్లో యూత్ ను ఎక్కువగా ఆకట్టుకున్న సినిమా బస్ స్టాప్. ప్రిన్స్, శ్రీదివ్య హీరో హీరోయిన్స్ గా నటించిన ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది.అందమైన ప్రేమకథతో పాటు ఆకట్టుకునే కామెడీ ఉంటుంది ఈ సినిమాలో.. అయితే ఈ సినిమా తర్వాత శ్రీదివ్య క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగులో శ్రీదివ్యకు మంచి డిమాండ్ క్రియేట్ అయ్యింది. ఆ తర్వాత కేరింత సినిమాతో హిట్ అందుకుంది ఈ భామ. కానీ తెలుగు కంటే తమిళ్ లో శ్రీదివ్య ఎక్కువ ఆఫర్స్ అందుకుంది. కోలీవుడ్ లో ఈ అమ్మడు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. కోలీవుడ్ లో శివ కార్తికేయన్, కార్తీ , విశాల్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించి పేరు తెచ్చుకుంది.శ్రీ దివ్య చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు సినిమాలు చేసింది. ఆతర్వాత హీరోయిన్ గా మారిపోయింది. మనసారా సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత బస్ స్టాప్, మల్లెలతీరంలో సిరిమల్లెపువ్వు, కేరింత సినిమాలు చేసింది. అయితే ఎక్కువగా ఈ అమ్మడు తమిళ్ లోనే సినిమాలు చేసింది. అయితే శ్రీదివ్య మాత్రమే కాదు ఆమె అక్క కూడా హీరోయిన్ అన్న విషయం మీకు తెలుసా.? అవును ఆమె కూడా ఓ క్రేజీ హీరోయిన్. టాలీవుడ్ లో పలు సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆమె పేరు శ్రీ రమ్య. ఈ అమ్మడు కూడా చాలా అందంగా ఉంటుంది. 2008లో వచ్చిన 1940లో ఒక గ్రామం అనే సినిమాలో నటించింది ఈ బ్యూటీ. ఆ సినిమాతో నంది అవార్డు సైతం గెలుచుకుంది. ఆతర్వాత శ్రీకాంత్‌తో విరోధి, అలియాస్ జానకి వంటి సినిమాలు చేసింది. అలాగే తమిళ్ లోనూ ఓ సినిమా చేసింది శ్రీ రమ్య. కానీ ప్రస్తుతం సినిమాల్లో ఎక్కువ కనిపించడం లేదు ఈ అమ్మడు.





## ఆ సమస్యలకు రామబాణం..

కివి పండులో ఔషధ గుణాలతోపాటు.. పోషకాలు పుష్కలంగా దాగున్నాయి.. కివిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సమృద్ధిగా ఉంటుంది. అందుకే.. కివి పండును సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు. ముఖ్యంగా, శరీరానికి అవసరమైన విటమిన్-సి కివిలో అధికంగా లభిస్తుంది. దీని గుజ్జులో ఉండే చిన్న నల్లటి విత్తనాలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆసిడ్లు కూడా ఉంటాయి.. ఇవన్నీ మొత్తం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

శక్తివంతమైన కివి పండులో ఇందులో విటమిన్ సి (నారింజ కంటే ఎక్కువ), విటమిన్ కె, విటమిన్ ఇ, ఫైబర్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎన్నో సమస్యలకు అమృతఫలంగా పేర్కొంటారు.

కివి పండు ప్రయోజనాలు..

వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది: ప్రస్తుత కాలంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం చాలా అవసరం. కివి పండులో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రోజువారీ శరీరానికి అవసరమయ్యే విటమిన్-సి మొత్తాన్ని ఒక కివి పండు అందిస్తుంది.

గుండె ఆరోగ్యం: కివి పండు గుండె ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది.. తద్వారా గుండెపోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా 2-3 కివి పండ్లను తీసుకోవడం వల్ల రక్తం గడ్డకట్టడాన్ని నివారించవచ్చు. ఆస్పిరిన్ టాబ్లెట్ తరహాలో ఇది గుండెకు రక్షణ కల్పిస్తుంది.

ఆస్తమా - అలర్జీల నివారణ: శీతాకాలం సహా.. సీజన్ మారినప్పుడల్లా.. ఆస్తమా, అలర్జీలు ఇబ్బంది పెడుతుంటాయి. కివిలో ఉండే విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు ఆస్తమా రోగులకు ఉపశమనం కలిగిస్తాయి. గురక, శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాలను తగ్గిస్తాయి.

జీర్ణక్రియ మెరుగుదల: మంచి ఆరోగ్యం కోసం జీర్ణక్రియ సక్రమంగా ఉండటం అత్యవసరం. కివి పండులో డైటరీ ఫైబర్‌తో పాటు, ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది.. ఇది జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణక్రియ కోసం కివిని ఆహారంలో చేర్చుకోవాలి.

కంటి చూపు మెరుగుదల: నేటి కాలంలో చిన్నపిల్లల్లో కూడా కంటి సమస్యలు పెరుగుతున్నాయి. కివి పండులో జియాజాంతిన్, లుటిన్ అనే రెండు కాంపౌండ్లు ఉంటాయి. లుటిన్‌ను "ఐ విటమిన్" అని కూడా అంటారు. ఈ రెండు కంటి ఆరోగ్యానికి చాలా మంచివి.. కంటి సంబంధిత వ్యాధులు, క్యాటరాక్ట్‌లు రాకుండా రక్షిస్తాయి. రెటీనా దెబ్బతినకుండా కాపాడుతూ, అధిక కాంతి నుండి కళ్లను రక్షించడంలో సహాయపడతాయి.

చర్మ ఆరోగ్యం: కివి చర్మ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే కొల్లాజెన్ ఫైన్ లైన్స్, స్మైల్ లైన్స్ వంటి వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కివి పండు గుజ్జును అలోవెరాతో కలిపి రాత్రిపూట ముఖానికి రాసి ఉదయం కడిగేస్తే మొటిమల సమస్య కూడా తగ్గుతుందని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి కివి పండు చాలా సహాయకారిగా ఉంటుంది. దీనిలో అధిక నీటి శాతం, తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటాయి. ఈ లక్షణాలు బరువు తగ్గడానికి దోహదపడతాయి.. అదే సమయంలో శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి.

మంచి నిద్ర: నిద్రలేమితో (ఇన్సోమ్నియా) బాధపడేవారు తమ ఆహారంలో కివి పండును చేర్చుకోవడం వల్ల మంచి నిద్ర పడుతుందని 2011లో జరిగిన ఒక పరిశోధనలో తేలింది.

ఇతర ప్రయోజనాలు:

కివిలో విటమిన్-సి తో పాటు ఐరన్ కూడా ఉంటుంది కాబట్టి, ఐరన్ లోపం (అనీమియా) ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకారి. కివిని బనానాతో కలిపి తీసుకుంటే అనీమియాను అధిగమించవచ్చు.

ఆహారంలో కివి వినియోగం:

అల్పాహారాన్ని దాటవేయడం మంచిది కాదు. తినడానికి ఆసక్తి లేనప్పుడు, కివిని సలాడ్‌గా, స్మూతీగా లేదా స్నాక్‌గా తీసుకోవచ్చు. కివి, దోసకాయ, కొద్దిగా అల్లం కలిపి చేసుకునే జ్యూస్ వ్యాధి నిరోధక శక్తిని పెంచడంతో పాటు, బరువు తగ్గడానికి, శరీరాన్ని డీటాక్సిఫై చేయడానికి సహాయపడుతుంది. వేసవిలో ఈ జ్యూస్ డీహైడ్రేషన్ నుండి కూడా రక్షిస్తుంది.

కివి పండు ప్రస్తుతం అన్నిచోట్లా సులభంగా లభిస్తుంది. దీని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా, మీ రోజువారీ ఆహారంలో కివిని చేర్చుకోవడం ఆరోగ్యకరమైన జీవితానికి ఒక మంచి అడుగు అవుతుందని.. ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిది.




## అభిషేక్ మళ్ళీ పుంజుకుంటాడా?

టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన వేట మొదలైంది. లీగ్ దశలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయకేతనం ఎగురవేసిన టీమిండియా, ఇప్పుడు సూపర్-8 రౌండ్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమైంది. ఆదివారం నాడు అహ్మదాబాద్ వేదికగా గత ప్రపంచకప్ రన్నరప్ సౌతాఫ్రికాతో భారత్ తన మొదటి సూపర్-8 మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి దృష్టి, అందరి చర్చా ఒక్కరి గురించే.. ఆయనే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. లీగ్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ (సున్నా పరుగులు) అయి నిరాశపరిచిన అభిషేక్ ఫామ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

అభిషేక్ శర్మ వరుసగా విఫలమవుతుండటంతో అభిమానులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా కూల్‌గా ఉన్నాడు. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అభిషేక్ ఫామ్ గురించి ఆందోళన పడుతున్న వారిని చూస్తేనే నాకు జాలేస్తోంది. నాకు అభిషేక్ గురించి భయం లేదు, కానీ అతడిని ఎదుర్కోబోయే ప్రత్యర్థి జట్ల గురించి మాత్రం చాలా టెన్షన్ గా ఉంది. గత ఏడాది కాలంగా అభిషేక్ జట్టు కోసం ఎంతో చేశాడు, ఇప్పుడు అతనిపై నమ్మకం ఉంచి ఆ బాకీ తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది" అని సూర్య గంభీరంగా సమాధానమిచ్చాడు.

ఈ వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు అభిషేక్ శర్మను భారత బ్యాటింగ్ వెన్నెముకగా భావించారు. కానీ టోర్నీ మొదలైనప్పటి నుంచి అతడిని దురదృష్టం వెంటాడుతోంది. మొదటి మ్యాచ్‌లోనే సున్నాకే వెనుదిరగడమే కాకుండా, ఆ తర్వాత తీవ్ర అనారోగ్యం పాలై రెండు రోజుల పాటు ఆసుపత్రిలో కూడా ఉండాల్సి వచ్చింది. కోలుకుని జట్టులోకి వచ్చినా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవలేకపోయాడు. ఒకే నెలలో ఆడిన ఎనిమిది టీ20 మ్యాచ్‌ల్లో ఐదు సార్లు సున్నాకే అవుట్ కావడం ఎవరికైనా ఆందోళన కలిగించే విషయమే. కానీ కెప్టెన్ సూర్య మాత్రం అభిషేక్ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో అన్ని విమర్శలకు చెక్ పెడతాడని నమ్ముతున్నాడు.

లీగ్ దశలో పసికూనలపై గెలిచినంత సులభంగా సూపర్-8 ఉండదు. ఇక్కడ సౌతాఫ్రికా వంటి బలమైన జట్టుతో తలపడాల్సి ఉంది. ఒకవేళ సౌతాఫ్రికాతో జరిగే కీలక మ్యాచ్‌లో కూడా అభిషేక్ త్వరగా అవుట్ అయితే మాత్రం టీమిండియా చిక్కుల్లో పడటం ఖాయం. మీడియా ముందు కెప్టెన్ ఎంత ధైర్యంగా మాట్లాడినా, తెర వెనుక మాత్రం ఒత్తిడి ఉందనేది వాస్తవం. అభిషేక్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మళ్ళీ ఫామ్‌లోకి వస్తాడా? లేక సూర్య నమ్మకాన్ని వమ్ము చేస్తాడా? అనేది ఆదివారం తేలిపోనుంది.



## 10 ఏళ్ల తర్వాత అద్భుతం..

ఆస్ట్రేలియా గడ్డపై భారత మహిళా క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. దశాబ్ద కాలంగా ఊరిస్తున్న నిరీక్షణకు తెరదించుతూ.. కంగారూ కోటలో టీమిండియా జయభేరి మోగించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు, ఆస్ట్రేలియాతో జరిగిన నిర్ణయాత్మకమైన మూడో టీ20 మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 2-1తో కైవసం చేసుకుంది. 2016 తర్వాత ఆస్ట్రేలియాపై భారత్ టీ20 సిరీస్ గెలవడం ఇదే తొలిసారి. అడిలైడ్‌లో జరిగిన ఈ పోరులో స్మృతి మంధాన తన బ్యాటింగ్‌తో చెలరేగగా, యువ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ తన బౌలింగ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది.

శనివారం (ఫిబ్రవరి 21) జరిగిన ఈ కీలక మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్ షెఫాలీ వర్మ త్వరగానే అవుట్ అయినా, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు ఏకంగా 121 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మంధాన కేవలం 55 బంతుల్లో 82 పరుగులు చేయగా, జెమిమా 59 పరుగులతో రాణించింది. వీరిద్దరి వీరవిహారంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 176 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆస్ట్రేలియా బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్ రెండు వికెట్లు పడగొట్టింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభం అదిరిపోయింది. మొదటి ఓవర్లోనే 18 పరుగులు పిండుకోవడంతో మ్యాచ్ వారి చేతుల్లోకి వెళ్లేలా కనిపించింది. అయితే రెండో ఓవర్లోనే సీన్ మారింది. యువ సంచలనం శ్రేయాంక పాటిల్ తన స్పిన్ మాయాజాలంతో ఆస్ట్రేలియా ఓపెనర్లను కట్టడి చేసింది. చూస్తుండగానే 32 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి ఆసిస్ కష్టాల్లో పడింది. ఆష్లీ గార్డనర్ (57) ఒంటరి పోరాటం చేసినా, ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించలేదు. శ్రేయాంక పాటిల్ (3/22), శ్రీ చరణి (3/32) ధాటికి ఆస్ట్రేలియా 159 పరుగులకే పరిమితమైంది. దీంతో భారత్ చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది.

ఈ విజయంతో కేవలం సిరీస్ మాత్రమే కాదు, మల్టీ ఫార్మాట్ సిరీస్‌లో కూడా భారత్ 4-2 ఆధిక్యంలోకి వెళ్ళింది. 2017 తర్వాత ఆస్ట్రేలియా తన సొంత గడ్డపై ఏ ఫార్మాట్‌లోనూ సిరీస్ ఓడిపోలేదు. అలాంటి రికార్డును భారత్ ఇప్పుడు బద్దలు కొట్టింది. 10 ఏళ్ల తర్వాత ఆసిస్ గడ్డపై టీ20 సిరీస్ గెలవడం అంటే అది మామూలు విషయం కాదు. ఈ జోష్‌తోనే భారత జట్టు త్వరలో జరగనున్న వన్డే, టెస్ట్ మ్యాచ్‌లకు సిద్ధమవుతోంది. వచ్చే మహిళా టీ20 వరల్డ్ కప్ 2026కు ఈ గెలుపు ఒక గొప్ప ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com